# సంస్కరణలు బోధన సరళ తరానికా ...? సంక్లిష్టానికా ...?
## - ఎస్టియూ జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి

నంబులపూలకుంట, ఆగస్టు 13 ప్రభాతవార్త

విద్యారంగంలో కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలు రోజురోజుకు ఉపాధ్యాయునిపై బోధనేతర పనుల భారం మోపుతూ బోధనకు దూరం చేసే విధంగా ఉన్నాయని ఎస్టియూ జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి విమర్శించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల్లో బోధనేతర కార్యక్రమాలు రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలని ఒకవైపు ఘోషిస్తుంటే మరోవైపు ప్రభుత్వం రోజు రోజుకు బోధనేతర పనుల బారం మోపుతూ బోధనకు దూరం చేస్తోందని తెలిపారు. స్వేచ్ఛపూరిత వాతావరణంలో బోధనకు అవకాశం లేనప్పుడు సామర్ధ్యాధార బోధన ఎలా సాధ్యమని ప్రశ్నించారు. పాఠశాలల ప్రారంభం నుండి వివిధ రకాల యాపులు నిర్వహణ, ఆన్లైన్ పనులు, యోగాంధ్ర, మెగా పేరెంట్స్ మీటింగ్, ఎఫ్ఎల్ఎన్ శిక్షణ, లీడర్షిప్ ట్రైనింగ్ లాంటి బోధనేత కార్యక్రమాలతో ఉపాధ్యాయులు బోధనకు దూరమవుతున్నారని దీనివలన విద్యార్థులకు బోధన కుంటుపడుతుందని తెలిపారు. ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో భాగంగా తీసుకొచ్చిన అసెస్మెంట్ బుక్ లెట్ విధానం తీవ్ర గందరగోళానికి గురి చేస్తుందని తెలిపారు. సంవత్సరం పొడుగునా నిర్వహించే సమ్మేటివ్, ఫార్మేటివ్ పరీక్షలను ప్రతి విద్యార్థి అదే పుస్తకంలో రావాల్సి ఉండడం, ఎఫ్ఎ1, ఎస్ఎ2 పరీక్షల్లో ఇచ్చిన ప్రశ్నలు సమ్మెటివ్ అసెస్మెంట్ పరీక్షల్లో పునరావృతం అయ్యే అవకాశాలున్న నేపథ్యంలో చూచిరాతకు ఆస్కారం ఉందని తెలిపారు. ఇలా ఉంటే విద్యార్థుల సామర్థ్యాలను ఎలా మదింపు చేయాలని ప్రశ్నించారు. వందల సంఖ్యలో పిల్లలు ఉన్న పాఠశాలలలో బుక్లెట్లను భద్రపరచడం తలకి మించిన భారమని, పరీక్ష నిర్వహణ, పిల్లల ప్రతిస్పందన నమోదు, ఓఎంఆర్ బబ్లింగ్, మూల్యాంకన పత్రాలను స్కానింగ్ చేసి యాప్లో అప్లోడ్ చేయడం, ఆన్లైన్లో మార్కుల నమోదు తదితర పనులు రోజుల తరబడి చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమ ర్శించారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు, అధిక సంఖ్యలో పిల్లలు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తీవ్రమైన పని భారంతో మానసిక ప్రశాంతత లేని పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. సంస్కరణలు తీసుకొచ్చే ముందు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడాన్ని సంఘ పక్షాన తీవ్రంగా వ్యతిరేకి స్తున్నామన్నారు. సంస్కరణలు విద్యా ప్రమాణాలు పెంచే విధంగా ఉండాలి తప్ప, బోధనను హరించే విధంగా ఉండకూడదని తెలిపారు. వెంటనే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ సరికొత్త పరీక్షల సంస్కరణలకు స్వస్తి పలికి, పాత పద్ధతిలోనే పరీక్షల నిర్వహించేలా చూడాలని డిమాండ్ చేశారు. పాఠ శాల స్థాయిలో బోధనేతర పనులను పూర్తిగా రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడి సందీప్, శివయ్య, గోవర్ధన్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి, రమణయ్య, వెంకటరమణారెడ్డి, పూర్ణానంద రెడ్డి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్టియూ జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి

# నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ

పెద్దపప్పూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన అశ్వత్థంలో వెలసిన శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి దేవాలయానికి సంబంధించి నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు దేవాదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆలయ ఇఒ సుబ్రమణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. కావునా ఆసక్తిగల వారు ఈ నెల 25వతేదీలోపు అనంతపురం జిల్లా దేవాదాయశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుల కొరకు దేవస్థానం ఇఒను సంప్రదించాలని ఆయన తెలియచేశారు.

# 15 నుండి ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఈ నెల 15 నుండి ఆర్టీసి బస్సుల్లో స్త్రీశక్తి పథకం ద్వారా మహిళా ప్రయాణీకులు, ట్రాన్స్జెండర్లకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తాడిపత్రి ఆర్టీసి డిపో మేనేజర్ బి.మురళీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15 నుండి స్త్రీశక్తి పథకాన్ని అమలు చేసి మహిళా ప్రయాణీకులు, ట్రాన్స్జెండర్లకు ఉచిత ప్రయాణాన్ని అందించబోతోందన్నారు. ఇందులో భాగంగా పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్లో మాత్రమే అమలు చేయడం జరుగుతుందన్నారు. అయితే సప్తగిరి ఎక్స్ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్లు, ఏసి బస్సులు, నాన్ స్టాప్ బస్సులు, అంతర్రాష్ట్ర బస్సులు, తిరుమల, శ్రీశైలం ఘాట్ రోడ్డు సేవలు ఉచిత ప్రయాణ పథకం నుండి మినహాయించడం జరిగిందన్నారు. అర్హత కలిగిన సేవల్లో ఈ సౌకర్యాన్ని పొందడానికి ప్రయాణీకులు ఆధార్కార్డు, ఓటర్కార్డు, రేషన్కార్డుల్లో ఏదైనా ఒకటి కలిగి వుండాలని ఆయన తెలియచేశారు.

# పర్యావరణ సమతుల్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి - తహశీల్దార్ ప్రతాప్రెడ్డి

యాడికి, ఆగస్టు 13 ప్రభాతవార్త

పర్యావరణ సమతుల్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తహశీల్దార్ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణలో బుధవారం తహశీ ల్దార్ ప్రతాప్రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రి ప్రహరీ గోడ వెంబడి ఖాళీ స్థలం కబ్జాకు గురి కాకుండా వుండేందుకు మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ధృవనారాయణ, లయన్స్ క్లబ్ సభ్యులు రెవిన్యూ అధికారుల చేతుల మీదుగా మొక్కలు నాటించి అనంతరం వాటికి ఇనుప కంచే వేయించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, ధ్రువనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒకవైపు మొక్కలను పెంచుతూ మరోవైపు చెట్లను సంరక్షిస్తూ పర్యావరణ సమతు ల్యతలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.



మొక్కలు నాటుతున్న తహశీల్దార్ ప్రతాప్రెడ్డి, ధృవనారాయణ

# నూతన కమిటీని సన్మానించిన బిజెపి నాయకులు

తాడిపత్రిటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి దేవాలయం నూతన కమిటీ చైర్మన్గా చంద్రమోహన్ నాయుడు, కమిటీ మెంబర్గా భారతీయ జనతా పార్టీ నాయకులు చవ్వా రంగనాథ్రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని బిజెపి నాయకులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.

# శివాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్రెడ్డి హాజరయ్యారు. ఇందులో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్గా అడుసుమల్లి చంద్రమోహన్, ఆలయ కమిటీ సభ్యులుగా చవ్వా రంగనాథరెడ్డితో పాటు పలువురు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పిస్తామని నూతన కమిటీ చైర్మన్ చంద్రమోహన్ తెలియచేశారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ

# పంటలసాగుపై రైతులకు అవగాహన - ఏఒ భారతి

తనకల్లు, ఆగస్టు 13 ప్రభాతవార్త

పంటలసాగుపై మండల వ్యవసాయాధికారి భారతి రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం తనకల్లు, పరకువాండ్లపల్లిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఈ-పంటపై మండల వ్యవసా యా ధికారి భారతి అవగాహన కల్పించారు. రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలన్నారు. పంటలో క్రిమిసంహారక మందుల పిచికా రీ కొరకు కిసాన్ డ్రోన్లు ప్రభుత్వం 80 శాతం రాయితీపై అందచేస్తో ందన్నారు. వీటి కొరకు 5 మంది రైతులు కలిసి గ్రూప్ ఏర్పాటు చేసుకోవాల న్నారు. వేరుశనగ పంట పూత దశలో వున్నప్పుడు ఎకరాకు 4 బస్తాలు జిప్సం వేయడం వలన దిగుబడి పెరగడమే కాకుండా గింజలో నూనె శాతం పెరుగుతుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం వర్తించని రైతులు రైతు సేవా కేంద్రంలో గ్రీవెన్స్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి భారతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయాధికారి భారతి, రైతులు

# హెచ్ఐవి, మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 13, ప్రభాతవార్త : స్థానిక శ్రీ విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీంలు సంయుక్తంగా బుధవారం విద్యార్థులకు హెచ్ఐవి మరియు మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జోనల్ సూపర్ వైజర్ వెంకట్, లింక్ వర్కర్ యువరాజ్లు మాట్లాడుతూ.... హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి రాకుండా తీసుకోవాలి స జాగ్రత్తలు, ఒక వేళ వ్యాధి సోకితే ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, వాటికి సబంధించిన మందులు లభ్యత తదితర అంశాలపై అవగాహన కలిగించారు. అదే విధంగా ఎయిడ్స్ యాక్ట్ 2017, టోల్ఫ్రీ నంబర్ 1097 గురించి వివరించారు. అదే విధంగా విద్యార్థులు, యువత మత్తు బానిసఅయితే వారి భవితవ్యం చీకటిమయం అవుతుందన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం ర్యాలి నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల ఛైర్మెన్ మస్తాన్, లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలి నిర్వహిస్తున్న విద్యార్థినులు

# పంట నమోదును పరిశీలించిన ఉద్యాన అధికారి

యల్లనూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త

యల్లనూరు మండలంలో పంట నమోదు కార్యక్రమాన్ని బుధవారం ఉద్యాన అధికారి నెట్టి కంటయ్య పరిశీలించారు. యల్లనూరు మండలంలో పంట సాగు చేస్తున్న ప్రతి రైతు పంటను ఆర్ఎస్కె సిబ్బంది తప్పకుండా నమోదు చేయించాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఒ రామాంజనేయులు, ఎంపిఇ కుళ్లాయమ్మ, రైతులు పాల్గొన్నారు.

# మద్యం, మాదక ద్రవ్యాలపై ప్రజలకు అవగాహన

యాడికి, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ సమీపంలో బుధవారం ఏఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో మద్యం మాదక ద్రవ్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పలు ప్రమా దాలకు కారకులవుతున్నారన్నారు. సమాజం గురించి ప్రతి ఒక్కరు అవగా హన కలిగి వుండాలని, మాదకద్రవ్యాలు, వాటి నుండి కలిగే దుష్ఫలితాల గురించి వివరించారు. అనంతరం పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఇస్మాయిల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ వెంకటేష్

# హరికృష్ణరావుకు శుభాకాంక్షలు తెలిపిన జె.సి

తాడిపత్రిటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రకటించిన 31 నామినేటెడ్ పదవుల్లో భాగంగా ఆరె కటిక కార్పొరేషన్ చైర్మన్గా ఎన్నికైన పెద్దవడుగూరుకు చెందిన హానుమంతకారి హరికృష్ణరావు బుధవారం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్రెడ్డి ఆరె కటిక చైర్మన్గా ఎన్నికైన హరికృష్ణరావుకు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్రవ్యా ప్తంగా వున్న ఆరె కటికల అభ్యున్నతి కోసం కృషి చేయాలని జె.సి సూచించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు హరికృష్ణ రావుకు ప్రత్యేక అభినందనలు తెలియచేశారు.



జె.సి ప్రభాకర్ రెడ్డిని కలిసిన హరికృష్ణరావు

# ఆటో - తుఫాన్ వాహనం ఢీ
## - ఒకరు మృతి - 8 మందికి గాయాలు

తనకల్లు, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండలంలోని చీకటిమానుపల్లి గ్రామం వద్ద బుధవారం ఆటో - తుఫాన్ వాహనం ఢీ కొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా 8 మందికి గాయాలయ్యాయి. ఎస్ఐ గోపి తెలిపిన వివరాలు ఇలా వున్నా యి. తనకల్లు మండలం నల్లగుంట్లపల్లి గ్రామానికి చెందిన టమోటా రైతు కూలీలు 9 మంది ఆటోలో తనకల్లు నుండి మొలకలచెరువు వైపు వెళ్తుండగా, చీకటిమానిపల్లి గ్రామ సమీపంలోకి రాగానే తిరుపతి వైపు నుండి బగలకోట వైపు వెళ్తున్న తుఫాన్ వాహన డ్రైవర్ అనిల్ బసవరాజ్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ ఆటోను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న లక్ష్మమ్మ అనే మహిళ మృతి చెందగా, 8 మంది గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా వుంది. విషయం తెలుసుకున్న ఎస్ఐ గోపి సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన 8 మందిని చికిత్స నిమిత్తం వందేమాతరం టీం సభ్యులు, అంబులెన్స్ సహాయంతో తనకల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించి, తదుపరి మెరుగైన వైద్యం కోసం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు.



ప్రమాదానికి గురైన ఆటోను పరిశీలిస్తున్న ఎస్ఐ గోపి

# రైతు సేవ కేంద్రం వద్ద అందుబాటులో లేని ఎహెచ్ఎ

నంబులపూలకుంట, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలో రెండు రైతు సేవ కేంద్రం ఉన్నాయి. ప్రభుత్వ వారు ఇద్దరిని ఎహెచ్ఎలను నియమించడం జరిగింది. కానీ వీరు ఇద్దరు తూతు మంత్రంగా రిజిస్టర్లలో సంతకాలు చేసి పశు వైద్యశాలకు వెళ్లి కాలక్షేపంతో కాలం గడుపుతున్నారు. పశు వైద్యశాల వద్ద ప్రభుత్వ నియమాల ప్రకారం సిబ్బంది ఉన్నారు. కానీ ఎహెచ్ఎ అదనంగా అక్కడ ఉండడం మండల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదంటూ ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు. వీరి యొక్క విధి నిర్వహణ రైతు సేవ కేంద్రం నిర్వహించినట్లయితే ప్రభుత్వం వారు సబ్సిడీగాని పశువు సంబంధించిన వివిధ పథకాలు రైతుల అడిగి తెలుసుకోవచ్చు. అలా కాకుండా ఇద్దరు ఒకే చోట ఉండటం వల్ల ఎటువంటిప్రయోజనం లేదని, మాకు ఒక్కరు కూడా అందుబాటులో ఉండటం లేదని వారి చుట్టూ మేము ఎక్కడున్నారని ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రైతు సేవ కేంద్రం వద్ద విహెచ్ఎ ఉద్యోగస్తులు రైతులకు అందుబాటులో ఉండాలని మండలం ప్రజలు కోరుతున్నారు. లేనిచో.. నిత్యం మాకు అందుబాటులో ఉండి మాకు అవసరమైన సేవలను గురించి తెలియజేస్తూ, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను వివరించే వారు కావాలని వెంటనే అటువంటి వారిని ఏర్పాటు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.



రైతు సేవాకేంద్రం

# బొలెరో - కంటైనర్ ఢీ - ఒకరు మృతి

అమడగూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండలంలోని నిలువరాతిపల్లి కూడలి వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. వివరాలు ఇలా వున్నాయి. ఓడిసి నుండి మొలకలచెరువుకు టమోట మార్కెట్కు కూలీలతో వెళుతున్న బొలెరోను తమిళనాడు నుండి పెనుకొండ వద్ద వున్న కియా కంపెనీకి వస్తున్న కంటైనర్ ఢీ కొంది. ఈ ప్రమాదంలో బొలెరోలో వెళుతున్న దేవదాస్ (40) అనే చర్చిఫాదర్ మృతి చెందారు. వాహనం డ్రైవర్ జయరామకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ ప్రతీప్రాజ్ ఘటన స్థలానికి పోలీస్ సిబ్బందిని పంపి తీవ్రంగా గాయపడిన దేవదాస్ను 108లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వా సుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ప్రమాదంలో గాయపడిన వ్యక్తి

# శ్రీచౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహాలకు రూ.7.50 లక్షలు విరాళం

అమడగూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఆమడగూరు మండల కేంద్రంలో వెలిసిన శ్రీచౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహాల నిర్మాణాల్లో భాగంగా సిద్లగట్టు తాలూకా సలమకూలపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది పాపిరెడ్డి భాగ్యమ్మ కుటుంబ సభ్యులు ఒక అతిథి గృహం నిర్మాణం కోసం బుధవారం 7.50 లక్షల విరాళంకు గాను ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తంరెడ్డి అలయ సభ్యులకు తక్షణం 2 లక్షలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ శ్రీచౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహానికి పాపిరెడ్డి విరాళం అంద చేయడం గొప్ప విషయమన్నారు. వారి కుటుంబ సభ్యులకు శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు వుండాలని ఆలయ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కె.ఎన్. రాజన్నను మంత్రివర్గంలోకి తీసుకోవాలి
## జిల్లా వాల్మీకి నాయకుల హెచ్చరిక



పత్రికాగోష్టి లో మాట్లాడుతున్న మీనల్లి తాయన్న

బళ్లారి. ఆగస్టు13(ప్రభాతవార్త):

రాష్ట్ర సహకార శాఖ మంత్రి కే ఎన్ రాజన్నను మంత్రివర్గం నుంచి తొలగించడం అన్యాయమని వాల్మీకి సమాజం సీనియర్ నాయకుడిగా రాష్ట్రంలో ఉత్తమ వ్యక్తిగా ఉన్న రాజన్నను తిరిగి మంత్రి పదవి లోకి తీసుకోవాలని లేని పక్షంలో తీవ్ర పోరాటం చేస్తామని జిల్లా వాల్మీకి సమాజం నాయకులు హెచ్చరించారు. వారు ఉన్నట్లుగా మాట్లాడారు. నగరంలో ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పరిచిన పత్రికా గోష్టిలో వాల్మీకి నాయకుల సమక్షంలో మాట్లాడిన ఆయన సహకార మంత్రి మధుగిరి రాజన్నను మంత్రివర్గం నుండి ఎటువంటి సూచనలు లేదా నోటీసు లేకుండానే తొలగించారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలకు ఎస్టి వాల్మీకి నాయకుల్ని టార్గెట్ చేస్తుండటం ఆందోళనకరమన్నారు. రాజన్న రాజీనామా ఉత్తర్వును వెంటనే రద్దు చేసి, ఆయనకు మళ్ళీ మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. షెడ్యూల్డ్ తెగల శాఖలో నిధుల అవకతవకల ఘటనకు సంబంధించి ఘటనకు సంబంధించి ఏ తప్పు చేయని బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి. నాగేంద్రను కూడా మంత్రి పదవి నుండి తొలగించారని అన్నారు. ఆర్థిక శాఖ సీఎం చేతుల్లో ఉన్నప్పటికీ ఆయన ఆదేశం లేకుండా చట్టవిరుద్ధ కార్యకలాపాలు ఎలా కొనసాగుతాయని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా, గతంలో రమేష్ జార్కిహోళిని కూడా కుట్రతో మంత్రి పదవి నుండి తొలగించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, బిజెపి రాష్ట్ర నాయకుడు బి. శ్రీరాములుకు కూడా డిసిఎం ఇవ్వకుండా మోసం చేశారు. ఆ తర్వాత ఆయనను మోసం చేశారు. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుంటే, వాల్మీకి నాయకులను అన్ని పార్టీలు మోసం చేస్తున్నాయి వాల్మీకి వర్గాన్ని ప్రభుత్వం విస్మరించవద్దని ఆయన కోరారు. జోళదరాశి తిమ్మప్ప మాట్లాడుతూ, రాజకీయాల్లో వాల్మీకి నాయకులను కారణం అడగకుండానే మంత్రిత్వ శాఖ నుండి తొలగిస్తున్నారని,ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమాధానం చెప్పి వెంటనే కె.ఎన్. రాజన్న ,బి. నాగేంద్రలను తిరిగి మంత్రివర్గంలోకి తీసుకోవాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పోరాటం ప్రారంభిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రభుత్వ న్యాయవాది జయరామ్ మాట్లాడుతూ, కె.ఎన్. రాజన్న నకిలీ ఓటర్ల జాబితా గురించి తన అభిప్రాయం మాత్రమే వ్యక్తం చేశారని నోరు జారీ ఉంటే చట్టం ప్రకారం చర్య తీసుకోవాలి తప్ప మంత్రివర్గం నుంచి తొలగించడం అన్యాయమని చెప్పారు. రాష్ట్రంలో వాల్మీకి ప్రజల మనోభావాలకు విఘాతం కలగకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ హై కమాండ్ పెద్దలదేనన్నారు. ఈ సందర్భంలో పలువురు వాల్మీకి సముదాయం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

# మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ను సన్మానించిన మిత్రులు

ఓబులదేవరచెరువు, ఆగస్టు14, ప్రభాతవార్త :

కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుద్దల ప్రవీణను వారి మిత్రబృందం సన్మానం చేశారు.బుధవారం.. .డైరెక్టర్ ప్రవీణ,ఆమె భర్త గోపీనాథ్ రెడ్డి స్వగృహానికి వెళ్లిన మిత్రులు ఆనంద్, విశ్వనాథరెడ్డి, నాగేష్, గిరినాథ్ రెడ్డి,మహమ్మద్ ఖాన్,శ్రీనివాసులు, సత్యనారాయణ,శేఖర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపి పూలమాలలు వేసి సన్మానం చేశారు.ఈ సందర్భంగా గోపినాథ్ రెడ్డి మిత్రులు మాట్లాడుతూ.... తమ సహచరుడు, చిన్ననాటి మిత్రుడైన గోపీనాథ్ రెడ్డి భార్య ప్రవీణ కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీలో ఉంటూ.... మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిల వెన్నంటే ఉంటూ సహకరించినందుకు మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా ఎన్నికవ్వడం ఎంతో ఆనందంగా ఉందని మిత్ర బృందం పేర్కొన్నారు. అలాగే గోపీనాథ్ రెడ్డి కుటుంబం భవిష్యత్తులో, టిడిపిలో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గోపీనాథ్ రెడ్డి మిత్ర బృందంతో పాటు పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ను సన్మానినిస్తున్న మిత్ర బృందం

# బళ్లారిలో నేడు అఖండ భారత సంకల్ప దినాచరణ
## హిందూ జాగరణ వేదిక బృహత్ కార్యక్రమం
## ముఖ్య వక్త గా పాల్గొంటున్న మాధవి లత

బళ్లారి, ఆగస్టు 13 (ప్రభాతవార్త): హిందూ జాగరణ వేదికచే నగరంలోని ఎస్ జి టి కళాశాల మైదానంలో అఖండ భారత సంకల్ప దినాచరణ కార్యక్రమం జరుపుతున్నట్లు జాగరణ వేదిక నాయకుడు శ్రీరామ్ తెలిపారు. నగరంలో ఓ ప్రైవేట్ హోటల్లో ఏర్పరిచిన పత్రికా గోష్టిలో మాట్లాడిన ఆయన 1947 ఆగస్టు 14 అనంతరం దేశంలో జరిగిన ఘోర దురంతాల గురించి ప్రజలకు తెలియచెప్పేందుకు ఈ బృహత్ కార్యక్రమం ఏర్పరిచినట్లు చెప్పారు. కార్యక్రమానికి ప్రధాన వక్తగా హైదరాబాద్ నుంచి బిజెపి సీనియర్ నాయకురాలు మాధవి లత రానున్నట్లు హిందూ జాగరణ వేదిక నుంచి పలువురు ప్రముఖులు ఈ సభకు హాజరు అవుతారన్నారు.1947 ఆగస్టు 14 న దేశానికి స్వాతంత్రం వచ్చిందన్న ఆనందంతో ఉన్న ప్రజలకు దేశ విభజన, కాంగ్రెస్ పాలకుల మూర్ఖత్వపు నిర్ణయాలు, దేశ ప్రజలకు జరిగిన మోసం, అఖండ భారతదేశాన్ని ముక్కలుగా చేసిన వైనం గురించి సభలో వక్తలు తమ ప్రసంగాల ద్వారా ప్రజలకు తెలియజేబుతారన్నారు. ఈ సభకు సుమారు 30 వేల మందికి పైగా హిందూ ప్రజ లు హాజరవుతారని, సభలో హిందుత్వ రక్షణకు ప్రాధాన్యమిస్తూ సనాతన ధర్మం పరిరక్షణ గురించి ప్రజలకు తిరిగి చెప్పడం జరుగుతుందన్నారు. సభకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా పోలీసు బందోబస్తు కోరినట్లు శ్రీరామ్ చెప్పారు. ఈ సందర్భంలో హిందూ జాగరణ వేదిక పదాధికారులు కిషోర్, ఎర్రి స్వామి, గురు రాజ్, అర్జున్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



పత్రికా గోష్టిలో మాట్లాడుతున్న హిందూ జాగరణ వేదిక నాయకుడు శ్రీరామ్

# వివాహ వేడుకలో పాల్గొన్న బాణా నాగేశ్వర్రెడ్డి



వివాహ వేడుకలో పాల్గొన్న బాణా నాగేశ్వర్రెడ్డి

తాడిపత్రిటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్రెడ్డి కుమారుడు ప్రణయ్రెడ్డి వివాహ వేడుకలో ఏపిహెచ్ఎస్జి రాష్ట్ర కార్యదర్శి బాణా నాగేశ్వర్రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం పట్టణంలో వారి స్వగృహంలో పెళ్ళికొడుకు చేసే కార్యక్రమంలో బాణా నాగేశ్వర్రెడ్డి పాల్గొని ప్రణయ్రెడ్డిని ఆశీర్వదించారు.

# డ్రగ్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం...



విద్యార్థులతో ప్రమాణం చేయిస్తున్న హెచ్యం

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 13, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా డ్రగ్ రహిత సమాజాన్ని స్థాపించాలని హెడ్మాస్టర్ విజ యలక్ష్మి, సచివాలయ మహిళా పోలీస్ ఎస్. పర్వీన్ పిలుపునిచ్చారు. ఎస్పి మల్లిక్షార్జున్ రెడ్డి ఆదేశాల మేరకు ...బుధవారం మండలంలోని గౌనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాసా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టోల్ ఫ్రీ నెంబర్ 19 72, తోపాటు బాల్యవివాహాలు హెల్ప్ లైన్ 1098, సైబర్ క్రైమ్ 1930 నంబర్లపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుండి చెడు అలవాటుకు బానిస కాకుండా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం డ్రగ్రహిత సమాజాన్ని స్థాపిస్తామంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీలకు కేటాయించిన భూముల జోలికి వస్తే ఖబర్దార్ - ఎస్సీ ప్రజాసంఘాల నాయకులు

బుక్కరాయసముద్రం ఆగస్టు 13 ప్రభాతవార్త బుక్కరాయసముద్రం మండల పరిధిలోని జంతులూరు గ్రామ సమీపంలో ఎస్సీలకు కేటాయించిన ఐదు ఎకరాల భూముల జోలికి వస్తే ఖబర్దార్ అని ఎస్సీ ప్రజాసంఘాల నాయకులు చిన్న ఆంజనేయులు ఎమ్మార్పీఎస్ చంద్ర ఆరోపించారు. బుధవారం మండల తాసిల్దార్ శ్రీధర్ మూర్తికి దళితుల భూములను కాపాడాలని వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంతులూరుసెంట్రల్ యూనివర్సిటీ 14వ బెటాలియన్ పక్కన ఉన్న ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి జోలికి వస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని ఎస్సీ ప్రజా సంఘాల నాయకులు చిన్న ఆంజనేయులు ఎమ్మార్పీఎస్ చంద్ర స్పష్టం చేశారు. జంతులూరు గ్రామ పొలంలోని సర్వే నంబర్ 256 లో ఉన్న భూమిలో జంతులూరు గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీవాసులకు ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాల కొరకు ఆ భూమిని కేటాయించడం జరిగినది. ప్రభుత్వ భూములను కాపాడాలని వీఆర్వో ని కాపలాగా పెడితే ఆ వీఆర్ట వీఆర్వో భార్య పేరుతో భూమిని ఎక్కించుకోవడం జరిగినది. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వీఆర్వో పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని తాసిల్దారున్ని కోరారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని సంరక్షిస్తామని ఆ భూమి పేదలకు ఇళ్ల పట్టాలకు కేటా ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రెవిన్యూ అధికారులతో కలిసి దళిత సంఘాల నాయకులు సెంట్రల్ యూనివర్సిటీ దగ్గర ఉన్న ఐదు ఎకరాల భూమిని పరిశీలించి రాళ్లను పీకేశారు. త్వరలోనే ఈ భూమిని పేదలకు పట్టాలు ఇచ్చేలా చూడాలని కోరారు.



తాసిల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న దళిత ప్రజా సంఘాల నాయకులు

06ATP27_06ATP27.qxd 13-08-2025 PM 10:27 Page 1



## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

మడకశిర ఆగష్టు 13 ప్రభాతవార్త:

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశం ఆజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమం జరుపుకుంటున్న తరుణంలో యావత్ భారతదేశం వ్యాప్తంగా ఖిహర్ ఘర్ తిరంగా ర్యాలీ" నిర్వహిస్తున్న సందర్భంగ మడకశిర మున్సిపల్ చైర్మన్ శ్రీ నరసింహ రాజు ఆధ్వర్యంలో బుధవారం మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ ల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా కూటమి నాయకులు మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా, మడకశిర సింగల్ విండో అధ్యక్షుడు కన్నా, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు నాగరాజు, మడకశిర మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుబ్బరాయుడు, జిల్లా టీచర్ సెల్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సి ఎల్ లెంకప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి ధనుంజయ్, రాము, సీనియర్ నాయకులు ధర్మవరం సూర్యప్రకాష్, అనంత హరికృష్ణ, ఎస్ఎన్ హనుమంత,ఈశ్వర్, కాంతరాజు, మఠం లక్ష్మీనారాయణ, హరిప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని ప్రతి ఇంటిపైన జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని బీజేపీ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 80శాతం సబ్సిడీతో రైతులకు ఆధునిక వ్యవసాయ డ్రోన్లు అందజేత...!

ధర్మవరం రూరల్ ఆగష్టు 13 ప్రభాతవార్త



డ్రోన్లను ట్రయిల్ చూస్తున్న వ్యవసాయ అధికారులు నాయకులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగంలో ఆధునిక సాంకేతికతను రైతుల వద్దకు చేరవేయాలనే లక్ష్యంతో ప్రారంభించిన అన్నదాత రైతు సేవా సంఘం కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశానుసారం బుధవారం మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ఏడి లక్ష్మణ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.... మన రాష్ట్ర మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక ఆసక్తి, మార్గదర్శకత వలన ధర్మవరం రైతులకు ఈ సౌకర్యం అందింది. ఫార్మ్ మిషనరీ బ్యాంక్ ఆధ్వర్యంలో, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక సహకారంతో, డ్రాగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తయారు చేసిన ఆధునిక వ్యవసాయ డ్రోన్ను అన్నదాత రైతు సేవా సంఘం సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ డ్రోన్ సహాయంతో పంటలపై పురుగుమందులు, ఎరువులు తక్కువ సమయంతో, తక్కువ ఖర్చుతో పిచికారి చేయవచ్చుని ఆలాగే ఈ డ్రోన్ల వినియోగం వల్ల రైతులు శ్రమ, సమయం, ఖర్చును ఆదా చేసుకోవడంతో పాటు పంటల సంరక్షణను వేగవంతం చేయవచ్చునని ఒక్క డ్రోన్ పూర్తి ఖరీదు ..9,80,000/ కాగా, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ మొత్తం ..7,84,000/. రైతు గ్రూప్ వంతుగా కేవలం ..1,96,000/ మాత్రమే చెల్లించవలసి ఉంటుందని 80 శాతం సబ్సిడీతో ఆధునిక సాంకేతికత ఇప్పుడు ప్రతి రైతు అందుబాటులోకి వచ్చింది అని హరీష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడి లక్ష్మణ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, డ్రాగో డ్రోన్స్ కంపెనీ రేప్రజెంటివేటివ్ రవి, స్టేట్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్, అన్నదాత రైతు సేవా సంఘం సభ్యులు, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బిజెపి నాయకులు శ్యామ్ రావు, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, సురేంద్ర నాయుడు, నరేష్, లక్ష్మీనారాయణ, నారప్ప, రవి, నాగరత్నమ్మ, విజయలక్ష్మి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ధర్మవరం విద్యార్థులు ఎంపిక..

ధర్మవరం రూరల్ ఆగష్టు 13 ప్రభాతవార్త



ఎంపికైన విద్యార్థులతో అసోసియేషన్ నాయకులు

రాష్ట్ర స్థాయిలో బాస్కెట్ బాల్ పోటీలకు ఈనెల 14 నుండి 17 తేదీ వరకు కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో జరిగే 8 వ ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్స్ పోటీల్లో 6 మంది ధర్మవరం విద్యార్థులు ఎంపిక అయినట్లు బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ , శెట్టిపి జయ చంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణం నుండి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం అన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి.జయ చంద్రారెడ్డి ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామి రెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా, కోచ్ సంజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేంద్ర, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



చట్టాల గురించి వివరిస్తున్న దృశ్యం

వజ్రకరూర్ ఆగష్టు 13 ప్రభాతవార్త

విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు హరి ప్రసాద్ యాదవ్ విద్యార్థులకు సూచించారు. బుధవారం ఆయన మండలంలోని తట్టుకల్లు గ్రామంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ ధనలక్ష్మి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అత్యవసర సమయాలలో ఉపయోగపడే 100, 108 వంటి నెంబర్లను తప్పనిసరిగా గుర్తుంచుకోవాలన్నారు. ఏమైనా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తినప్పుడు గట్టిగా అరవడం,కేకలు వేయడం వంటివి చేయాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు అంశాల గురించి వివరించారు.

## నేడు రామగిరిలో రైతులతో ట్రాక్టర్ ర్యాలీ

- అన్నదాత సుఖీభవ పథకంపై హర్షం వ్యక్తం చేస్తూ ర్యాలీ
- ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో కార్యక్రమం
- పెద్ద ఎత్తున తరలి రావాలని రైతులకు, కార్యకర్తలకు పిలుపు



రామగిరి టిడిపి నాయకులతో ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త

అన్నదాత సుఖీభవ పథకం అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండల కేంద్రంలో నేడు (గురువారం) భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించనున్నట్లు టిడిపి నేతలు తెలిపారు. ఇందుకు సంబంధించి బుధవారం రామగిరిలో మండల నాయకులతో ఎమ్మెల్యే పరిటాల సునీత చర్చించారు. ఇటీవల ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.7వేలు రైతులకు అందించిన నేపథ్యంలో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు మండల కేంద్రంలో ఈ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందిన స్థానిక రైతులు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు పెట్టుబడి సాయం కింద మొదటి విడుతగా 7వేలు అందించామని, రానున్న రోజుల్లో రెండు విడుతల్లో 13వేలు ఇస్తామని తెలిపారు. దీనిపై రైతులు కూడా సంతోషంగా ఉన్నారని అందుకే ప్రభుత్వానికి మద్దతుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు.

## అంతర్ రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

31 ద్విచక్ర వాహనాలు స్వాధీనం డి.ఎస్.పి నరసింగప్ప



స్వాధీన పరుచుకున్న ద్విచక్ర వాహనాలను పరిశీలిస్తున్న డి.ఎస్.పి నరసింగప్ప

పెనుకొండ ఆగస్టు 13 ప్రభాతవార్త

గత కొంతకాలంగా పలు రాష్ట్రాలలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగను అరెస్ట్ చేసి 31 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు పెనుకొండ డిఎస్పి నర్సింగప్ప తెలియజేశారు. బుధవారం పెనుకొండ డిఎస్పి కార్యాలయంలో సిఐ రాఘవన్తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ.రత్న ఆదేశాలమేరకు పెనుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ .రాఘవన్ పర్యవేక్షణలో కియా పోలీసు స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్ రాజేష్ తన సిబ్బందితో మంగళవారం మండలపరిధిలోని దుద్దేబండక్రాస్వద్ద అనుమానాస్పదంగా వస్తున్న మండలంలోని మునిమడుగు కు చెందిన వినోద్ కుమార్ను అదుపులో తీసుకొని విచారించగా నేరాలు అంగీకరించినట్లు ఆయన తెలిపారు. పలురాష్ట్రాలలో పలు ప్రాంతాలలో అతను దొంగలించిన మొత్తం 31 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు మోటారు సైకిళ్ల విలువ సుమారు రూ.18,60,000/ (పద్దెనిమిది లక్షల అరవై వేల రూపాయలు) ఉంటుందన్నారు ముద్దాయి వినోద్ కుమార్ పైన ఇప్పటికే సెల్ఫోన్లు, డ్రిప్ వైర్లు దొంగలించిన విషయములో ధర్మవరం, అనంతపురము రైల్వే పోలీసు స్టేషన్ల నందు మరియు కొత్తచెరువు పోలీసు స్టేషన్ నందు పలు దొంగతనం కేసులు ఉన్నాయన్నారు. కేసులలో బెయిలు పైన విడుదల అయ్యి,త్రాగుడుకి, జల్సాలకు అలవాటు పడి అనంతపురము నందు 8 , కదిరి నందు 6 కర్ణాటక రాష్ట్రం పావగడ నందు 5 కర్నూలు జిల్లా డోన్నందు3 తిరుపతి నందు 3 , ధర్మవరం నందు 2 కళ్యాణదుర్గం నందు 1 పాకాల నందు1, రొద్దంనందు 01 ముదిగుబ్బ నందు 01 , మొత్తం 31 మోటారు సైకిళ్ళను దొంగతనం చేసినట్టు ఆయన తెలిపారు. కేసులో కీలక పాత్ర వహించిన కియా పోలీసు స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్ రాజేష్, క్రైమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్లు నాగరాజు, మారుతి మరియు ఇతర సిబ్బందిని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న ప్రత్యేకంగా అభినందించి రివార్డు ప్రకటించారన్నారు.

## మళ్లీ వాయిదాపడిన ఎంపిపి ఉప ఎన్నిక

- గైర్హాజరైన వైసిపి ఎంపిటిసి సభ్యులు

రామగిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త



హాజరైన సభ్యులు

మండల ప్రజాపరిషత్ అధ్యక్ష ఉప ఎన్నిక మళ్లీ వాయిదా పడింది. ఉప ఎన్నికకు నాల్గవ సారి నోటిఫికేషన్ విడుదల చేసి ఉప ఎన్నికకు సభ్యులు హాజరు కావానలి నోటీసులు జారీ చేసి ఎంపిపి ఉప ఎన్నికకు బుధవారం హ్యాజరు కావాలన్నారు. అయితే వైసిపి ఎంపిటిసి సభ్యులు గైర్హాజరయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి సంజీవయ్య ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహణ చేపట్టగా ఒక టిడిపి ఎంపిటిసి సభ్యుడు, ఇద్దరు మద్దతు ఎంపిటిసిలు హాజరయ్యారు. హాజరైన వారంత పురుష సభ్యులు కావడం ఎంపిపి స్థానం మహిళలకు రిజర్వేషన్ కావడంతో ఈ ఎన్నికను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారి సంజీవయ్య ప్రకటించారు. తదుపరి ఉత్తర్వుల కోసం ఎన్నికల కమిషన్కు, జిల్లా పరిషత్ సీఈఓకు లిఖిత పూర్వకంగా తెలియజేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇప్పటికి నాలుగు సార్లు నోటిఫికేషన్ విడుదల అవ్వడం ఐదు సార్లు ఎన్నిక నిర్వహించగా ఒక్కసారి కూడా వైసిపి సభ్యులు హాజరు కాలేదు. ఎంపిపి ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కాగానే వైసిపి ఎంపిటిసి సభ్యులను రాజకీయ క్యాంపులకు తరలించారు. వైసిపి సభ్యులకు బలమున్న గైర్హాజరవుతూనే వస్తున్నారు. బుధవారం ఎన్నిక సందర్భంగా సిఐ శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసులు మాత్రం పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు చేపట్టారు. చివరికి ఎంపిపి ఎన్నిక అంటే ప్రజలు కూడా నవ్వుకునే పరిస్థితి వచ్చింది.

## ఎస్ఐ ఆధ్వర్యంలో గర్భవతులకు అన్నదానం

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త



గర్భవతులకు అన్నం వడ్డిస్తున్న దృశ్యం

మండల, పరిధిలోని ఎన్ఎస్ గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో ప్రతి బుధవారం గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరీక్షలకు వచ్చిన, చెన్నేకొత్తపల్లి ఎస్సై ఆధ్వర్యంలో 50 మంది గర్భవతులకు భోజన సౌకర్యం కల్పించారు. అదేవిధంగా మరో 50 మంది ఆసుపత్రి సిబ్బందికి స్వయంగా డాక్టర్ రవి కుమార్ నాయక్తో పాటు సికె పల్లి ఎస్ఐ అలాగే పోలీసులు భోజనాలు వడ్డించారు. గర్భిణీ స్త్రీలకు భోజన సౌకర్యం కల్పించినందుకు గర్భవతులు ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి నాయక్ గర్భిణి స్త్రీలకు సూచనలు సలహాలు అందించారు.

## వెలగని వీధి లైట్లు



ఐదు రోజులుగా వెలగని బల్బు

వజ్రకరూర్ ఆగస్టు 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పట్టావీధిలో గత ఐదు రోజులుగా వీధి లైట్లు వెలగక పరిసరాలలో చీకట్లు అలుముకున్నాయి. ప్రస్తుతం వరుసగా కురుస్తున్న వర్షాలకు వీధుల్లో నీరు నిల్వ ఉంటుంది. చీకట్లో వీటిలో నడవాలంటే భయపడే పరిస్థితులు నెల కుంటున్నాయి. చీకట్లో చికిటికలు సంచరిస్తున్నప్పుడు పొరపాటున వాటినీ తొక్కిన, అవి కరిచిన ప్రాణాపాయం కలిగే పరిస్థితి ఉంది. విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు వాటిని చక్కదిద్దడం కన్నా, అటువంటి పరిస్థితులు ఏర్పడుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని స్థానికులు వాపోతున్నారు. వీధి బల్బులు వెలుగుని విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వీధి బల్బులు వెలిగేలా చర్యలు చేపట్టాలని కాలనివాసులు కోరుతున్నారు.

## మాదక ద్రవ్య రహిత దేశాన్ని తయారు చేస్తాం- ఎస్ఐ వీరేష్



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఐ వీరేష్

అగళి, ఆగస్టు 13 ప్రభాతవార్త

మాదక ద్రవ్య రహిత దేశాన్ని తయారు చేస్తామని అగళి కెజిబివి విద్యార్థులతో ఎస్ఐ వీరేష్ ప్రతిజ్ఞ చేయించారు. బుధవారం ప్రత్యేకంగా కెజివి గుప్తా కళాశాల విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏ దేశానికైనా యువతే శక్తి అని సమాజం, దేశాభివృద్ధిలో యువత శక్తి ముఖ్యమైనదని వారి సహకారం తప్పనిసరి అని తెలిపారు. మాదక ద్రవ్య రహిత భారతదేశ ప్రచారంలో గరిష్ట సంఖ్యలో యువత చేరడం చాలా గొప్ప విషయం అన్నారు. దేశం సవాల్ను స్వీకరిస్తూ ఈరోజు మనం నషాముక్త్ భారత్ అభియాన్ కింద ఐక్యంగా ఉన్నాము, సమాజం, కుటుంబం, స్నేహితులు మాత్రమే కాకుండా మనం కూడా మాదక ద్రవ్య రహితంగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. ఎందుకంటే మార్పు మనతోనే ప్రారంభం కావాలి, కాబట్టి మనమందరం కలిసి జిల్లాను రాష్ట్రాన్ని దేశాన్ని మాదక ద్రవ్య రహితంగా మార్చడానికి దృఢమైన నిర్ణయం తీసుకుందాం. మాదక ద్రవ్య రహితగా చేయండి మన దేశాన్ని మాదక ద్రవ్య రహితంగా మార్చడానికి నా శక్తి మేరకు నేను ప్రతిజ్ఞ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వీరేష్, ప్రిన్సిపాల్ రఘురామ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## "ఉల్లాస్... అక్షరాంధ్ర"లో అందరూ భాగస్వాములవ్వాలి

వయోజన విద్య ఉప సంచాలకులు

పుట్టపర్తి రూరల్ ఆగస్టు 13 ప్రభాతవార్త :




సమావేశంలో మాట్లాడుతున్న ఉపసంచాలకులు ఎస్ వెంకటేశ్వర్లు

"ఉల్లాస్ అక్షరాంధ్ర" అక్షరాస్యత కార్యక్రమంలో అందరూ భాగస్వాములవ్వాలని వయోజనవిద్య ఉప సంచాలకులు ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. పుట్టపర్తిలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉల్లాస్ అక్షరాంధ్ర ఒకరోజు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని అంబేద్కర్ భవన్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2023లో జీఎస్ డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కాస్ట్ సర్వే ద్వారా శ్రీ సత్యసాయి జిల్లాలో మొత్తం 3,75,876 మంది వయోజన నిరక్షరాసులు గుర్తించబడ్డారని తెలిపారు.వారిలో మొదటి విడతలో 93,886 మందిని ఈ సంవత్సరంలో అక్షరాసులుగా మార్చేందుకు సంబంధిత శాఖల సహకారంతో యాక్షన్ ప్లాన్ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ లక్ష్యం మూడు సంవత్సరాల్లో పూర్తి అక్షరాస్యత,రాబోయే మూడేళ్లలో ఈ మొత్తం 3,75,876 మందిని అక్షరాసులుగా మార్చి, శ్రీ సత్య సాయి జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అనంతరం డిఆర్డిఏ ,డిపిఎం రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "ఉల్లాస్... అక్షరాంధ్ర" అక్షరాస్యత కార్యక్రమంలో జిల్లా,మండల స్థాయి అధికారులందరూ భాగస్వాములవ్వాలని ఆయన కోరారు. జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి ఈ.జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ గత ఏడాది ఉల్లాస్ కార్యక్రమం కింద జిల్లాలోని 10 మండలాల్లో డ్వాక్రా మహిళాసంఘాల ద్వారా 15,954 మందికి అక్షరాస్యత కల్పించామని , ప్రస్తుతం జరుగుతున్న రెండో విడత కార్యక్రమంలో డి ఆర్ డి ఎ 51,637 మంది, డ్వామా - 9,389 మంది,మెప్మా - 32,860 మంది మొత్తం: 93,886 మంది నిరక్షరాశులను గుర్తించామన్నారు. ఒక్కో వాలంటీర్ టీచర్కు 10మంది లెర్నర్ల కేటాయించామని, ఆగస్టు నుండి 2026 ఫిబ్రవరి 20 వరకు 100 గంటల తరగతులు నిర్వహిస్తామని డిడి తెలిపారు. రెండు ప్రాథమిక పుస్తకాలు, ఐదు మోడల్ పేపర్లు, ఫైనాన్షియల్, డిజిటల్, ఫంక్షనల్, లీగల్ లిటరసీపై శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం 2026 మార్చిలో ఎఫ్ఎల్యన్ఎ పరీక్ష నిర్వహణ ఉంటుందని వయోజన విద్య ఉపసంచాలకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య ఉప సంచాలకులు యస్. వెంకటేశ్వర్లు, డిఆర్డిఎ డిపిఎం రామిరెడ్డి,అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఏపీఎంలు (డిఆర్డిఏ), ఏపీఓలు (డ్వామా), సిఎమ్మెమ్మలు (మెప్మా), వయోజన విద్యా సిబ్బంది కె. సుధాకర్, జి. వెంకటరమణ, పి. రవీంద్రనాయుడు, ఎస్.పి. మధుసూదన, వి.వరప్రసాద్ పాల్గొన్నారు.

## రాష్ట్ర సగర (ఉప్పర) చైర్మన్ను అభినందించిన తెదేపా నాయకులు.

రొద్దం. ఆగస్టు 13 ప్రభాతవార్త.



వెంకటరమణను సన్మానిస్తున్న తెదేపా నాయకులు

రాష్ట్ర సగర (ఉప్పర) కార్పొరేషన్ చైర్మన్ గా ఎంపికైన రంగేపల్లి వెంకటరమణను మండల నాయకులు అభినందించి సన్మానం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి ఎనలేని సేవ కృషి పట్టుదల ను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు రాష్ట్రవ్యాప్తంగా నాకు గుర్తింపు తెచ్చినందుకు నాకు సహకరించిన నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఎల్లప్పుడూ అన్యత కృతజ్ఞుణ్ణి. ఇలాంటి రోజు వస్తుందని ఎప్పుడూ ఊహించలేదు ఇకనుంచి రెట్టింపు ఉత్సాహంతో పార్టీకి పనిచేసే అందరికీ అందుబాటులో ఉంటానన్నారు ఈ సందర్భంగా తెదేపా నాయకులు రొద్దం మండల కన్వీనర్ నరహరి మాజీ జెడ్పిటిసి ఈ చిన్నపయ్య యువ నాయకుడు శ్రీనాథ్ చౌదరి సీనియర్ నాయకుడు తిరుమణి క్రిష్టప్ప లు వెంకటరమణను ఘనంగా సన్మానించి అభినందించడం జరిగింది.

## 16న గోపాలకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

-జయప్రదం చేయాలన్న గోపాలకృష్ణ యాదవ సంఘం

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త



పట్టణంలోని బళ్లారి బైపాస్ రోడ్డులోని రాధాకృష్ణ కళ్యాణ మండపంవద్దగల గోపాలకృష్ణ ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ బహుళ అష్టమి ఈనెల 16వ తేదీన శనివారం కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించడం జరుగుతుందని గోపాలకృష్ణ యాదవ సంఘం తెలిపింది. ఉదయం వేద పండితులు ఫణిరాజాచార్ ఆధ్వర్యంలో గోపూజ, గణపతి పూజ, గీతా ప్రచార సేవా సమితి బృందంచే గీతా పారాయణం, గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామిచే కృష్ణుని విశిష్టతపై ప్రవచన కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం గోపాలకృష్ణ మూలవిరాట్కు పంచామృతాభిషేకం, అర్చనలు, అలంకరణ, మంత్ర పుష్పం, మహా మంగళహారతి కార్యక్రమాలు, కృష్ణునికి తులాభారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మధ్యాన్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని భక్తులు పెద్దఎత్తున కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం

-ఇంటింటికీ చెత్త సేకరణలో హర్ ఘర్ తిరంగాపై ప్రజలకు అవగాహన

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త



ఇంటింటికీ చెత్త సేకరణలో భాగంగా హర్ ఘర్ తిరంగాపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుందామని అధికారులు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంతోపాటు పెద్దముష్టూరు గ్రామంలో ఇంటింటికీ చెత్త సేకరణలో భాగంగా జాతీయ జండాను గౌరవించడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాతీయ జండాను కింద పడకుండా చూసుకోవాలని, ప్రతి ఇంటిపైనా జండాను ఎగురవేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్కుమార్, ఉరవకొండ మేజర్ పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్సాహెబ్, పెద్దముష్టూరు పంచాయతీ కార్యదర్శి ఆషీర్బాబు, స్వచ్ఛభారత్ ఎంసీవో ఎం.జయప్రకాష్గౌడ్, పంచాయతీ మేస్త్రీలు, గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

## 16 న గోకులాష్టమి మరియు వేణుగోపాల స్వామి బ్రహ్మో రథోత్సవం.

అమరాపురం ఆగస్టు 13 ప్రభాతవార్త



మండల కేంద్రమైన అమరాపురం దక్షిణగొల్లహట్టిలో గోకులాష్టమి మరియు వేణుగోపాలస్వామి బ్రహ్మ రథోత్సవం ఈ నెల 16 నుండి 18 వ తేదీ సోమవారం వరకు నిర్వహించబడునని ఈ యాదవ యువక సంఘం సభ్యులు తెలిపారు.విశేష పూజలు మరియు బ్రహ్మరథోత్సవం యాదవ యువక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడునని వారు తెలిపారు.16న కృష్ణాష్టమి సందర్భంగా ఉదయం 6 గంటలకు గంగా పూజ, అభిషేకం సాయంకాలం గోపూజ, యాగశాల ప్రవేశం, 17న న వేణుగోపాల స్వామికి కల్యాణోత్సవం, సాయంకాలం వసంతోత్సవం,ఈనెల 18న సోమవారం వేణుగోపాల స్వామి బ్రహ్మరథోత్సవం నిర్వహించబడునని వారుతెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యాదవ యువకు సంఘం వారు కోరారు.

## విద్యుత్ స్తంభం తొలగింపు

గుంతకల్లు, ఆగస్టు 13 ప్రభాతవార్త

వార్త ప్రభావం



స్తంభాన్ని తొలగిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

పట్టణంలోని మార్కెట్ వద్ద నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్కు అంతరాయంగా వున్న విద్యుత్ స్తంభాన్ని మున్సిపల్ అధికారులు బుధవారం తొలగించారు. "కూడలి మధ్యలో విద్యుత్ స్తంభం..ట్రాఫిక్కు అంతరాయం" అన్న కథనాన్ని ఈ నెల10న వార్తదినపత్రిక ప్రచురించింది. స్పందించిన టౌన్ప్లానింగ్ అధికారులు స్తంభాన్నితొలగించారు. దీంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మత్తు పదార్థాలు...బంగారు జీవితానికి శాపాలు

-ఆదర్శ విద్యాసంస్థలో...డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ

గోరంట్ల, అక్టోబర్ 13 ప్రభాతవార్త

స్థానిక శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాల, ఎస్పివిఎం డిగ్రీ కళాశాలల్లో మాదకద్రవ్యాల నిర్మూలనపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం ప్రసంగిస్తూ నేడు యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడి వారి బంగారు జీవితాలను చేజేతులారా నాశనం చేసుకుంటున్నారని, గుట్కా జరదా, పొగాకు, కొకైన్ వంటి మత్తునిచ్చే పదార్థాలను విచ్చలవిడిగా వాడటం వలన దానికి బానిసలుగా తయారై జీవితాలను అంధకారమయం చేసుకుంటున్నారని, వీటిని అతిగా వినియోగించడం వల్ల క్యాన్సర్, గుండె, కాలేయ, శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు గురవుతారన్నారు. మత్తుకు అలవాటు పడటం వలన విచక్షణా రహితంగా ప్రవర్తించడం జరుగుతుందని తెలియచేశారు. కనుక యువత పెడదారి పట్టకుండా సన్మార్గంలో నడవాలని క్రమశిక్షణతో మెలగాలని దురలవాట్లు మానుకుని జీవితాలను బంగారుమయం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు, ప్రిన్సిపాల్స్ విజయలక్ష్మి, భక్తవత్సలం, కళాశాల ఎన్ఎస్ఎస్ పిఒలు ఆజాద్, బాలమోహన్, అధ్యాపకులు లక్ష్మి, అర్షియ, సుహాసిని, గోరంట్ల ఏఎస్ఐ రామాంజనేయులు, శ్రీనివాస్నాయక్, తదితరులు పాల్గొన్నారు.



డ్రగ్స్పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్

# జాతీయస్థాయి ఆన్లైన్ పోటీల్లో సర్పంచ్ ప్రతిభ

వజ్రకరూరు ఆగస్టు 13 ప్రభాతవార్త



గ్రామ సర్పంచ్ మోనాలిసా

సర్పంచ్ సంవాద్ యాప్ జాతీయ స్థాయి పోటీలలో వజ్రకరూరు గ్రామ సర్పంచ్ మోనాలిసా ప్రతిభను చాటి మొదటి స్థానం నిలిచి 35 వేల రూపాయల నగదు, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. భారతదేశం అంతటా సర్పంచులను అనుసంధానించి, అట్టడుగు స్థాయి నాయకుల మధ్య నెట్వర్కింగ్, నాలెడ్జ్ సమర్థవంతమైన నాయకులుగా తీర్చిదిద్దడానికి సర్పంచ్ సంవాద్ యాప్ ను క్వాలిటీ కౌన్సిలింగ్ ఆఫ్ ఇండియా(క్యూ సి ఐ) రూపొందించింది. ఈ యాప్ ద్వారా ప్రతినెల వివిధ అంశాలపై సర్పంచులకు పోటీలు నిర్వహిస్తారు. అందులో భాగంగా జూలై నెలలో బాలహిత పంచాయతీ(చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయత్) కార్యక్రమం పోటీ నిర్వహించారు. ఇందులో భాగంగా వీడియోని రూపొందించి యాప్ లో నమోదు చేశారు. పరిశీలించిన అనంతరం సర్పంచ్ మోనాలిసా ప్రతిభను కనబరిచి మొదటి స్థానంలో నిలిచారు. జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో అవార్డు రావడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. పలువురు ఆమెను ప్రశంసించారు.

# అంతర్జాతీయ అవయవ దినోత్సవం..


మానవహారం నిర్వహిస్తున్న రిషి స్కూల్ విద్యార్థులు

ధర్మవరం రూరల్ ఆగస్టు 13 ప్రభాతవార్త

పట్టణంలోని రిషి స్కూల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవయవ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం కలిసి కాలేజ్ సర్కిల్ నుండి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాలేజ్ సర్కిల్ నందు పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర మానవహారం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ స్వరూప సింగ్ మాట్లాడుతూ విద్యార్థి కేంద్రకృత సమగ్ర విద్యా విధానంలో భాగంగా మనిషి మరణం ద్వారా అవయదానం ద్వారా మరో జన్మనిచ్చిన వారవుతారని వాటి వలన మనిషి జన్మకు సార్థకత లభిస్తుందన్నారు. పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసులో ఇటువంటి కార్యక్రమాలు వలన అవగాహన కల్పించి సామాజిక సేవలో భాగస్వాములు అవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఈవో రవీంద్ర ఏవో రంగారెడ్డి వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన పయ్యావుల శ్రీనివాసులు


వధూవరులను ఆశీర్వదిస్తున్న పయ్యావుల శ్రీనివాసులు

వజ్రకరూరు ఆగస్టు 13 ప్రభాతవార్త

మండలంలోని గడే హోతూరు గ్రామంలో ని తెలుగుదేశం పార్టీ నాయకులు పడసాలా లింగ కుమారుడు సతీష్ వివాహానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కాసేపు ముచ్చటించారు. గత కొద్ది రోజుల క్రితం మృతిచెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గురుస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట క్లస్టర్ ఇంచార్జ్ ప్యాపిలి నాగేంద్ర, జిల్లా నాయకులు డాక్టర్ నాగభూషణం, మండల నాయకులు తిమ్మప్ప, ఈశ్వరయ్య, భాష, సదానంద, మనోహర్ తదితరులు ఉన్నారు.

# అటల్ బిహారీ వాజ్ పై క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం...!

ధర్మవరం రూరల్ ఆగస్టు 13 ప్రభాతవార్త


క్రీడాకారులకు సమాచారం తెలుపుతున్న హరీష్ బాబు

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా, మాజీ ప్రధానమంత్రి భారత్ రత్న అటల్ బిహారీ వాజ్పాయ్ స్మారకార్థం "అటల్ బిహారీ వాజ్పాయ్ స్టేట్ క్రికెట్ సీజన్ 2 టోర్నమెంట్ నిర్వహించినట్లు మంత్రి వ్యక్తిగత ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ 2025 ఆగస్టు 20 నుండి సెప్టెంబర్ 16 వరకు పట్టణంలోని ఆర్డీటీ గ్రౌండ్, ధర్మవరంలో జరగనుందని ఈ పోటీలలో పాల్గొనే అవకాశం కేవలం శ్రీ సత్య సాయి జిల్లా క్రికెట్ క్రీడాకారులకు మాత్రమే ఉంటుందని హరీష్ బాబు తెలిపారు. విజేత జట్టుకు రూ.1,00,000 నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూ.50,000 నగదు బహుమతి అందజేయబడుతుందని టోర్నమెంట్లో పాల్గొనదలచిన జట్లు రూ.1,000 ప్రవేశ రుసుము చెల్లించి, 2025 ఆగస్టు 17 లోపు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. మన యువ క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, రాష్ట్రస్థాయి గుర్తింపు పొందడానికి ఇది ఒక అద్భుతమైన వేదిక. క్రికెట్ను ప్రేమించే ప్రతీ క్రీడాకారుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ఆర్డిటి స్పోర్ట్స్ కోచ్ రాజశేఖర్ (9985929285) ను సంప్రదించాలన్నారు.

# కొత్తగాదికుంట హర్ఘర్ తిరంగ ర్యాలీ


విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

రామగిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండలంలోని కొత్తగాదికుంట ప్రాథమిక పాఠశాలలో హర్ఘర్ తిరంగ ర్యాలీని విద్యార్థులతో కలిసి గ్రామంలో వీధుల గుండా బుధవారం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎంహేమలత, ఉపాధ్యాయులు అరవింద్, అంగన్వాడీలు, గ్రామస్తులు, విద్యార్థులతో కలిసి జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటిపై ఈ నెల 13, 14, 15 తేదీలలో జాతీయ జెండాను ఎగరవేయాలన్నారు. ప్రతి విద్యార్థి విద్యావేత్తలందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఆర్టీసీ డిపో ముందు 2వ రోజు కొనసాగిన ఎన్ఎంయూఏ ధర్నా

-ప్రభుత్వం సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్


రెండవరోజు ఉరవకొండ ఆర్టీసీ డిపో మందు ధర్నా నిర్వహిస్తున్న నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త

వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ బుధవారం 2వ రోజు ఉరవకొండ పట్టణంలోని ఆర్టీసీ డిపో ముందు ధర్నా నిర్వహించింది. ధర్నాకు నాయకత్వం వహించిన అసోసియేషన్ డిపో కార్యదర్శి నారాయణస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం పీఆర్సీ కమీషన్ వెంటనే ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వేతన సవరణ అయిపోయి ఇప్పటికే రెండు సంవత్సరాలు పూర్తి అయినందున వెంటనే ఐఆర్ ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజినల్ కమిటీ సభ్యులు ఏడీసీలు శ్రీరాములు, తిరుపాలమ్మ, రామకృష్ణ, అసోసియేషన్ అధ్యక్షులు ఓబులేషు, గ్యారేజీ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు యువనేత వై.ప్రణయ్రెడ్డి వివాహానికి మాజీ సీఎం వై.ఎస్.జగన్ రాక

-విలేఖరుల సమావేశంలో వెల్లడించిన వైఎస్సార్సీపీ నాయకులు


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్సీపీ నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త

జిల్లా కేంద్రం అనంతపురంలోని రామ్నగర్ 80 అడుగుల రోడ్డు అయ్యప్పస్వామి గుడిదగ్గరలోగల జీఎంఆర్మైదానంలో గురువారం ఉదయం జరుగనున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి తనయుడు, వైఎస్సార్సీపీ యువజన విభాగం జోనల్ సమన్వయకర్త వై.ప్రణయ్రెడ్డి వివాహానికి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్రెడ్డి హాజరవుతున్నారని వైఎస్సార్సీపీ నాయకులు తెలిపారు. పట్టణంలోని స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఎంపీపీ ఎం.నరసింహులు, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.బసవరాజు, కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కె.గోవిందు తదితరులు మాట్లాడారు. వై.ఎస్.జగన్మోహన్రెడ్డి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించనున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులందరూ వివాహ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బండారు వేమన్న, కురుబ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నెలరోజుల్లో మోటర్ వైండింగ్ వర్క్స్ దుకాణంలో రెండు చోరీలు

-30 కేజీల కాపర్ వైరు ఎత్తుకెళ్లిన దొంగలు

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త


నెలరోజుల్లో రెండవసారి చోరీ జరిగిన రాజరాజేశ్వరి మోటర్ వైండింగ్ వర్క్స్ దుకాణం

పట్టణంలోని గవిమఠంకు వెళ్లే ప్రధాన రోడ్డులోగల రాజరాజేశ్వరి మోటార్ వైండింగ్ వర్క్స్ దుకాణంలో కేవలం నెల రోజుల వ్యవధిలోనే రెండు చోరీలు జరిగాయి. బుధవారం తెల్లవారుజావున దొంగలు దుకాణం షట్టరు తాళాలు వగులగొట్టి అందులోని దాదాపు 24 వేల రూపాయలు విలువ చేసే 30 కేజీల రాగి (కాపర్) వైరును ఎత్తుకెళ్లిపోయారు.


దుకాణాల్లో సామాగ్రిను దొంగలు చిందర వందర చేసిన దృశ్యాలు

ఈ సందర్భంగా దుకాణం యజమాని మల్లికార్జున 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ గత జూలై నెల 15వ తేదీన దొంగలు దుకాణం తలపులు పగులగొట్టి 86 కేజీలు పాత కాపర్ వైరును ఎత్తుకెళ్లారని దాని విలువ 80వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ఇప్పుడు కొత్త కాపర్ వైరును ఎత్తుకెళ్లిపోయారని వాపోయారు. వరుసగా తన దుకాణంలోనే చోరీలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు చోరీలను నియంత్రించడానికి గట్టి చర్యలు చేపట్టాలని ఆప్రాంతంలోని దుకాణదారులు కోరుతున్నారు.

# డిమాండ్కు తగ్గట్టు యూరియా సరఫరాకు చర్యలు తీసుకోండి

-జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్
-వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ఈ-మెయిల్

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త


నాగమల్లి ఓబులేష్

అనంతపురం జిల్లాలో ఆగస్టు నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో యూరియా కొరత నివారణ చర్యలు తీసుకొని డిమాండ్కు తగ్గట్టు యూరియాను సరఫరా చేయాలని జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ కోరారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడుకు ఈ-మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఆగస్టు నెలలో రైతులు ధాన్యం, వరి, మొక్కజొన్న లాంటి పంటలకు యూరియాను పైపాటుగా వాడుతారని ఇలాంటి పరిస్థితుల్లో యూరియా సరఫరాలో ఎలాంటి ఆలస్యం తలెత్తినా పంటల దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే అవకాశముంటుందని అలాంటి పరిస్థితి ఏర్పడితే రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం మొక్కజొన్న సాకు ఎక్కువైందని యూరియా అవసరం ఎక్కువగా ఏర్పడే అవకాశం ఉన్నందున ఈనెల యూరియా కోటాను పెంచి వేగవంతంగా సరఫరా చేయాలని ఈ-మెయిల్ ద్వారా లేఖ పంపినట్లు నాగమల్లి ఓబులేష్ వివరించారు.

# సూర్యనారాయణస్వామి ఆలయానికి వెండి సామాగ్రి వితరణ

-దాత తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవికు సన్మానం

ఉరవకొండ, ఆగస్టు 13 ప్రభాతవార్త


ఆలయ కమిటీ సభ్యులు, అర్చకునికి వెండి సామాగ్రి అందిస్తున్న దాతలు తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి దంపతులు


వెండి ప్లేటు, దీపాలు

మండల పరిధిలోని బూదగవి గ్రామం లోగల ప్రసిద్ధ సూర్యనారాయణ స్వామి ఆలయానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యదర్శి కొల్లి మాధవి దంపతులు 210 గ్రాముల బరువుగల దాదాపు 25వేల రూపాయలు విలువచేసే వెండి హారతి పళ్లెం, రెండు హారతులు అందించారు. మంగళవారం రాత్రి వారు సూర్యనారాయణస్వామి వారిని దర్శించుకొని ఈ మేరకు వాటిని ఆలయ కమిటీ, అర్చకులకు అందించగా వారు దాత కొల్లి మాధవి దంపతులను శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రకాష్స్వామి, ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ చిరంజీవి, సభ్యులు సుధాకర్, మహేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఒ


రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ

గుత్తి, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండలంలోని పెద్దొడ్డి గ్రామ సచివాలయాన్ని బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రభాకర్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా పి4 అడాప్షన్ గురించి ఆయన ఆరాతీశారు. ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గోరంట్ల జనసైనికులచే చైర్మన్ కేశవరెడ్డి, పత్తి చంద్రలకు సన్మానం


చైర్మన్, ఇన్చార్జ్లను సన్మానిస్తున్న జనసేన నాయకులు

గోరంట్ల, ఆగస్టు 13 ప్రభాతవార్త

జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం జిల్లా ఏడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి, జనసేన పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్లను మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల జనసేన నాయకులు ఇచ్చిన తేనేటి విందులో పాల్గొన్న చైర్మన్ కేశవరెడ్డి, పత్తి చంద్రలను జనసేన మండల కన్వీనర్ సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, గాజుల రమేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి చిలమత్తూరి వెంకటేష్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పాగుతోట వెంకటేష్, తిరుపాల్, చౌడేశ్వరి కాలనీ శ్రీనివాసులు, వెంకటేష్, తదితరులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# గుట్కా, గంజాయి, సిగరెట్లు మరియు ఆన్లైన్ బెట్టింగ్ పై అవగాహన

– ట్రైనింగ్ ఎస్సై నారాయణరెడ్డి


మత్తు ప్రదార్థాలపై అవగాహన కల్పిస్తున్న ట్రైనింగ్ ఎస్సై

కనేకల్ ఆగస్ట్ 13 ప్రభాతవార్త

కనేకల్ పట్టణంలో ప్రజలకు హానికరమైన అలవాట్ల ముప్పు, వాటి నుండి దూరంగా ఉండే మార్గాలపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. ట్రైనింగ్ ఎస్సైగా కనేకల్కు వచ్చిన నారాయణరెడ్డి ఈ కార్యక్రమాన్ని బస్టాండ్ పరిసరాల్లో నిర్వహించి, ప్రజలకు నేరుగా సందేశం అందించారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ, గుట్కా, గంజాయి, సిగరెట్లు వంటి మత్తు పదార్థాలు మన ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, కుటుంబాల ఆర్థిక, సామాజిక స్థిరత్వాన్నీ దెబ్బతీస్తాయని హెచ్చరించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల శారీరక వ్యాధులు, మానసిక సమస్యలు మరియు సమాజంలో అపకీర్తి తప్పదని వివరించారు. అదేవిధంగా, ఆన్లైన్ బెట్టింగ్ల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, "ఎవరూ తమ కష్టపడి సంపాదించిన డబ్బును ఈ రకమైన వలల్లో పెట్టవద్దు అని సూచించారు. ఆన్లైన్ బెట్టింగ్లలో డబ్బు పోగొట్టుకోవడం వల్ల చాలా కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిన ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లకు బానిస కాకుండా, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలి అని సూచించారు. అలాగే, ఎవరైనా పేకాట ఆడడం లేదా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం కనిపిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి అని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు పూర్తిగా గుప్తంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై నారాయణరెడ్డి, కనేకల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

కళ్యాణదుర్గం టౌన్ ,ఆగస్టు 13, ప్రభాతవార్త


పాఠశాలను తనిఖీ చేస్తున్న డిఈవో ప్రసాద్

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులు పరిశీలించి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు హాజరు శాతాన్ని క్షుణ్ణంగా ఉపాధ్యాయులను అడిగే తెలుసుకున్నారు. ఆగష్టు 15నజరిగే స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు పాఠశాల విద్యార్థినిలను ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అపర్ణ , వెంకటేశులు, రికార్డు అసిస్టెంట్ రమేష్ కృష్ణారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు చల్లా కిరణ్ చౌదరి , శివమ్మ ,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నంపల్లి లో మీ సమస్య మా బాధ్యత


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, అగస్ట్ 13 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం చిన్నంపల్లి పంచాయతీ పరిధిలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలమేరకుమీసమస్యమా బాధ్యత కార్యక్రమం టిడిపి నాయకులు బుధవారం పంచాయతి కార్యదర్శి చరణ్ కుమార్తో కలసినిర్వహించిప్రజలనువారిసమస్యలనుఅడిగితెలుసుకుని నమోదు చేసుకుని ప్రజల నుంచి అర్జీలుస్వీకరించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలను తెలుసుకుని నమోదు చేసుకొని పరిష్కరించడం కోసమే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభు త్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, పింఛన్లు, ఇళ్లస్థలాలు అర్హులందరికీ అందించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్య లపై నాయకులకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమము లో రాచానపల్లి పీ ఏ సి అధ్యక్షులు పాముదాయి రఘు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, మాజీ సర్పంచ్ కొండయ్య, మంగళ రాము, ఎం ఆర్ పి ఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు రమణ, టిడిపి నాయకులు పంచాయతీ కార్యదర్శిచరణ్, కుమార్, టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామనాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మీ సమస్య మా బాధ్యత కు విశేష స్పందన

- కృష్ణం రెడ్డిపల్లి లో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, అగస్ట్ 13 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం కందుకూరు పంచాయతీ పరిధిలోని కృష్ణం రెడ్డి పల్లి లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు మీసమస్యమా బాధ్యత కార్యక్రమం టిడిపి నాయకులు గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునతో కలిసినిర్వహించిప్రజలనువారి సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకునిప్రజలనుంచిఅర్జీలుస్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకేవచ్చివారి సమస్యలను తెలుసుకుని నమోదుచేసుకొని పరిష్కరించడం కోసమే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభు త్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, పింఛన్లు, ఇళ్లస్థలాలు అర్హులం దరికీ అందించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్య లపై నాయకులకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమము లో మండల కన్వీనర్ సూర్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ మురళి మోహన్, చియ్యేడు సొసైటీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధానకార్యదర్శి నాయుడు, అనంతయ్య, తిరుపతయ్య, తిరుపాల్, రమేష్, గణేష్ ,కుమ్మరరామాంజినేయులు, గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, స్టోర్ డీలర్లు బూత్ కన్వీనర్ బిఎల్వోలు, సచివాలయం సిబ్బంది, మరియు గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ విధించిన 50 సుంకాలను ఎత్తేయాలి

- కార్పొరేట్ సంస్థల నుండి వ్యవసాయాన్ని రక్షించాలి.
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్.


దిష్టి బొమ్మ దగ్ధం చేస్తున్న సిపిఐ నాయకులు.

అనంతపురం రూరర్, అగస్ట్ 13 ప్రభాతవార్త

వ్యవసాయంలోకి కార్పొరేట్ కంపెనీలను రానీయొద్దని, ట్రంప్ విధించిన 50 సుంకాలు వెంటనేఉపసంహరించుకోవాలని, ఉచితవాణిజ్యఒప్పందాలను విరమించాలని, నాలుగు లేబర్ కోడ్లనురద్దుచేయాలని కోరుతూ అనంతపురం జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో సోములదొడ్డి వద్ద ఈ రోజు ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మల్లికార్జునహాజరైమాట్లాడుతూ భారత ప్రభుత్వం సామ్రాజ్యవాద దేశాలతో చేసుకున్న అన్ని స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను పార్లమెంటులో చర్చించాలని కేంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశీయ రైతాంగ ప్రయోజనాలకు నష్టం చేసే అన్ని ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. రష్యా నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నదనే నేపంతో భారత దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వస్తువులపై 50 సుంకాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిడం దుర్మార్గమన్నారు. ప్రజలందరూ ట్రంప్, మోడీ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాలప్రజలుఐక్యంగాఉద్యమించాలని కోరారు. అదేవిదంగా మూడోసారి అధికారం చేపట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దైన మూడు నల్ల చట్టాలు రైతు ప్రయోజనాలను దెబ్బతీసే ప్రమాదకరమైన చట్టాలు ప్రకటించిందని, వ్యవసాయ మార్కెట్ చట్టాన్ని తెచ్చిందని, విదేశీ, స్వదేశీ బడా కంపెనీల ఎగుమతి, దిగుమతుల వ్యాపారుల ప్రయోజనాల కోసం జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం తీసుకు వచ్చిందని కేంద్ర ప్రభుత్వ విధానాలను దుయ్యబట్టారు. ఈ విధానాలవల్లభవిష్యత్తులో పంటలకు మద్దతు ధరలు ప్రకటించేవిధానాలను స్వస్తి పలుకుతారని, ప్రభుత్వం ఏజెన్సీల ద్వారా పంటలను కొనుగోలు చేసే అవకాశం భవిష్యత్తులో ఉండదని కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే పద్ధతుల్లో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదనిధ్వజమెత్తారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో ధరల స్థిరీకరణ నిధికి నిధులు తగ్గించిందని, ఎరువుల ధరలు ముఖ్యంగాకాంప్లెక్స్ఎరువులధరలు పెరిగాయని, వ్యవసాయ పరికరాల సబ్సిడీకి కోత పెట్టిందన్నారు. మనకు ఇష్టం, ఉన్న లేకపోయినా పాడి, పాల ఉత్పత్తులను, కోళ్లు, కోడి మాంసం దిగుమతి చేసుకోవాలని ఆంక్షలు విధించడం సరైనది కాదని, ఈ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల నుంచి బయటికి రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్ వ్యవసాయం వలన ఎక్కువగా నష్టపోయేది, కౌలురైతులేనన్నారు. కౌలురైతులనుఆదుకోవడానికి దేశ వ్యాప్తంగా సమగ్రమైన నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలనికోరారు. రాష్ట్రప్రభుత్వం విచ్చలవిడిగా, బలవంతంగా భూసేకరణ చేసి రైతులదగ్గరభూములను గుంజుకోవటందుర్మార్గమన్నారు. బలవంత భూసేకరణను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అభివృద్ధి చెందినపెట్టుబడిదారు దేశాలు ఇస్తున్నసబ్సిడీలతో మనదేశానికి వ్యవసాయ ఉత్పత్తులు దిగమతి అవుతున్నాయని, దీనివల్ల మన దేశంలో వ్యవసాయ రంగం దెబ్బతింటుందని వీటిని నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, రైతుసంఘంనాయకులు రామాంజనేయులు, మధు, చలపతి, నాగేష్, రెడ్డప్ప, అక్కులన్న, వేణుగోపాల్, నాగరాజులు పాల్గొన్నారు.

